

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,28 జులై 2025

8 పేజీలు

## విధ్వంసం నుండి

# అభివృద్ధి పదం వైపు రాష్ట్రం

### రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖా మంత్రి పార్థసారధి





**ఏలూరు,సూర్యబ్యూరో** : గత ప్రభుత్వ ఐదేళ్ల విధ్వంస పాలన నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పయనింపచేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. ఏలూరు జిల్లాలోని చాట్రాయి మండలంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పార్థసారధి పాల్గొన్నారు. ముందుగా చిత్తాపూర్ గ్రామంలో జల్ జీవన్ మిషన్ నిధులు రూ.83. 80 లక్షల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం తుమ్మగూడెం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం పోలవరం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి పార్థసారధి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేతకానితనంతో రాష్ట్రంలో అభివృద్ధిని అధోగతిపాలు చేసిందని 10 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. అభివృద్ధి దార్శినికుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో రాష్ట్రంలో మళ్ళీ అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, ఇప్పటికే పెట్టుబడిదారులు ముఖ్యమంత్రి మీద నమ్మకంతో 8లక్షల కోట్లరూపాయలను పెట్టుబడులుగా రాష్ట్రానికి అందించి పరిశ్రమలు ఏర్పాటుచేశారని, రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగఅవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదన్నారు. సంక్షేమంలో గత

- తరువాయి 2లో..

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

### - మండల,డివిజనల్,మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



**ఏలూరు,మేజర్‌న్యూస్** : ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను ఈ నెల 28వ తేదీ సోమవారం మండల ,డివిజనల్ మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లాస్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. ఇంటి నుంచేఆన్‌లైన్‌ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే,1100

- తరువాయి 2లో..

## కొల్లేరు గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యం

### - ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్





**ఏలూరురూరల్,మేజర్‌న్యూస్** : ఏలూరు రూరల్ మండలంలోని శ్రీపర్రు, పెదయాగనమిల్లి,కలకుర్రు, మానూరు, మహేశ్వరపురం, కోమటి లంక గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వెల్లడించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ప్రతిఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజల కోసం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పాలనను ప్రజలకు వివరించారు. అదేవిధంగా వారికి

- తరువాయి 2లో..

## రోడ్డు ప్రమాదంలో మరణించిన డీఎస్పీ చక్రధర్ అంత్యక్రియలు







### - పార్థివ దేహానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** హైదరాబాద్ సమిపంలో శనివారంరోడ్డు ప్రమాదంలో మరణించిన డీఎస్పీ మేక చక్రధర్‌రావు స్వగృహానికి ఆయన మృతదేహం ఆదివారం పాలకొల్లు పట్టణం చేరింది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మేక చక్రధర్ రావు పార్థివదేహంపై పుష్పగుచ్ఛాలనుఉంచి నివాళులర్పించి సంతాపాన్ని తెలియజేశారు. వారి సతీమణిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వపరంగా మేక చక్రధర్ రావు కుటుంబానికి అండగా ఉంటామని జిల్లాకలెక్టర్ తెలిపారు. ఏపీపోలీస్ఇంటెలిజెన్స్ కార్యాల యంలో డీఎస్పీగా పనిచేస్తున్న చక్రధరరావు స్వస్థలం పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు కాగా భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

- తరువాయి 2లో..

## 'కువైట్‌లో చిక్కుకున్న నా భార్యను రప్పించండి'

**కొయ్యలగూడెం రూరల్,మేజర్‌న్యూస్** : ఉపాధి కోసం కువైట్ దేశనికి వెళ్లిన తన భార్యను స్వగ్రామానికి తీసుకొని రావాలని భర్త మర్రిపూడి వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈసందర్భంగా కొయ్యల గూడెం మండలం బయ్యన గూడెం గ్రామానికి చెందిన మర్రిపూడి వెంకటరమణ మాట్లాడుతూ స్వగ్రామంలో కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే వాడినని తనకు ఇద్దరు ఆడపిల్లలు ,ఒక మగ పిల్లవాడు. వృద్దాప్యంలో వున తల్లి,తండ్రి, అని గత కొంత కాలంగా తను అనారోగ్యం బారిన పడటంతో కుటుంబ పోషణ ఆర్థిక పరిస్థితులు ఎదుర్కొనలేక తన భార్య సుమ ఇతర దేశం కు ఉపాధి కోసం వెళ్లిందని అన్నారు. భీమవరంలో ఉన్న ప్రవేట్ ఏజెంట్ సహాయంతో కువైట్ దేశానికి ఉపాధి నిమిత్తం పంపానని సుమ వెళ్లి మూడు నెలలు అయింది. కొంతకాలంగా సుమ ఆరోగ్య పరిస్థితి బాగోలేక భర్తకు ఫోన్‌ద్వారా విషయాన్ని తెలియపరచగా స్వగ్రామానికి రావాలని భర్త తెలియజేశాడు. విషయాన్ని యజమానికి తెలపగా తన ఫోను తీసుకొని భర్తతో మాట్లాడకుండా నిర్బంధించి

- తరువాయి 2లో..



# ప్రధాని మోదీ "మన్ కి బాత్ " సామాజిక చైతన్యానికి స్ఫూర్తి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి

**నూజివీడు, మేజర్‌న్యూస్:** దేశంలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న అనేక కళలను, వ్యక్తుల ప్రతిభా పాటవాలను బాహ్య ప్రపంచానికి తెలిసే విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్న ప్రధాని మన్‌కి బాత్ కార్యక్రమం సమ సమాజ స్ఫూర్తికి అద్దం పడుతుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ (తపన) చౌదరి అన్నారు.ఆదివారం నూజివీడు బాపు నగర్ శక్తి కేంద్రంలోని 144వ బూత్‌లో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని వీక్షించడం జరిగింది.ఈ సందర్భంగా గారపాటి చౌదరి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతు ప్రధాని మోదీ మనస్సులోని మాట సమాజ చైతన్యానికి మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.దశాబ్దాల నుంచి కోట్లాది మంది ప్రజలు ఈ కార్యక్రమం వీక్షించడంతో పాటు ఆయనతో కలిసి సంభాషించడం ఒక రికార్డు గా నిలిచిపోతుందన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతీ పోలింగ్ బూత్ లో జన సమీకరణ చేసి ప్రధాని మన్ కి బాత్ వీక్షించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నూజివీడు పట్టణ అధ్యక్షులు శ్రీమతి మల్లెపూడి నాగరాణి, ఏ.ఎం.సి ఛైర్మెన్ శ్రీమతి కుంపటి అరుణ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి.ఆర్.కె.రంగారావు,జిల్లా నాయకులు బోను అప్పారావు,



శివరాజు వసుంధరదేవి, మాటూరి రవికాంత్, ఎం. రాజశేఖర్,గోగినేని శ్రీనివాస కుమార అప్పారావు, మాగంటివాసు,భావరాజు పుల్లారావు, రాజేంద్ర ప్రసాద్,జనసేన నాయకులు సూరిశెట్టి శివ,బజారు దుర్గాప్రసాద్,ముసునూరు, అగిరిపల్లి మండల బిజెపి అధ్యక్షులు బడుగు శ్రీకాంత్, సొంగ రంగారావు,జిల్లా కార్యవర్గ సభ్యులు పి. లాలయ్య పార్టీ నాయకులు బుర్రే శ్రీఖర్,చెన్నారావు, ఎస్. రంగారావు, దోసపాటి మల్లిఖార్జున జగదీష్, దద్దనాల రవికిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపానికి గురై వివాహిత యువతి మృతి



**కొయ్యలగూడెంరూరల్, మేజర్‌న్యూస్:** వివాహిత యువతి ఉరివేసుకుని చనిపోయిన సంఘటన మండలంలోని బోడిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. బోడుగూడెం గ్రామంలో స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అవురి అంజలి (18)కితల్లిదండ్రులు లేక పోవడంతో ఫిర్యాదుదారుడైన వరుసకు అన్నయ్య అల్లూరి జగపతి రాజుఇంటి వద్ద ఉంటూ ఇంటర్ సెకండ్ ఇయర్ వరకు చదువుకుంది. అదే గ్రామానికి చెందిన ఆవురి వెంకట కళ్యాణ్ అనే యువకుడిని ప్రేమించి గత కొంతకాలం క్రితం పెద్దల సమక్షంలో ఇద్దరు పెళ్లి చేసుకున్నారు. అంజలి అత్తగారింటి వద్ద ఉంటూ జూన్ నెలలో ఆషాడ మాసం రావడంతో అల్లూరి జగపతి రాజు వద్దకు రావడం జరిగింది . ఆషాడ మాసం ముగియడంతో అంజలిని అత్తగారింటికితీసుకుని వెళ్ళమని భర్తకు తెలియజేయగా మీరే తీసుకురండి అని కళ్యాణ్ చెప్పగా, ఆవిషయం తెలుసుకొని అంజలి మనస్థాపానికి గురైఇంటి వద్ద ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెందిందని ఫిర్యాదుదారుడు తెలిపాడు. సంఘటనా స్థలానికి చేరుకుని పోలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల సురేష్‌బాబు,ఎస్సై చంద్రశేఖర్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు.

# జిల్లాలోనే ఉత్తమ సొసైటీగా ఆలమూరు పి.ఏ.సి.ఎస్.ని తీర్చిదిద్దుతా

### నూతన సొసైటీ ఛైర్మన్ కోయ నాగ వెంకట పోతురాజు





పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :మండలంలోనే కాక, జిల్లాలోనే ఉత్తమ సొసైటీగా ఆలమూరు పి.ఏ.సి.ఎస్.ని తీర్చి దిద్దు తానని నూతన సొసైటీ చైర్మన్ కోయ నాగ వెంకట పోతురాజు అన్నారు.శనివారం మధ్యాహ్నం ఆలమూరు సొసైటీ వేదికగా సొసైటీ త్రి సభ్యుల కమిటీ ప్రమాణ స్వీకారం లో భాగంగా ఆయన తో పాటు సభ్యులు కదలి ఏడుకొండలు, పెనుమత్స రాఘవ రాజు ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే తనయులు పితాని వెంకట్, టిడిపి మండల కమిటీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, జనసేన మండల అధ్యక్షులు కోయ వెంకట కార్తీక్, మండల, స్థానిక కూటమి నాయకులు, సొసైటీ రైతు సభ్యులు పాల్గొన్నారు.

# ఫోటో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం

**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు నియోజకవర్గ ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం సాయంత్రం స్థానిక ట్రావెల్స్ బంగ్లా నందు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులుగా కసగాల శ్యాం సువర్ణరావు, నరహరశెట్టి శ్యామ్ బాబు, సంఘ అధ్యక్షుడిగా దుర్గం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చాబెత్తిన ప్రేమ్ కిరణ్, కార్యదర్శిగా కొచ్చర సుకుమార్,ఉప కార్యదర్శిగా వాసుపల్లి సతీష్ కన్నా, కోశాధికారిగా, ఘంటసాల రామకృష్ణ, సంఘ పిఆర్‌ఓగా సభ్యులుగా కసగాల సుమంత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులుగాబోడావుల నాగరాజు, పండరెడ్డి శివ వరప్రసాద్, అంబటి హర్ష వర్ధన్, బట్టేలంక అయ్యప్ప, ఏకుల వేణు, ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఫోటోగ్రాఫర్స్ వృత్తిలో అందరూ కలసి సమన్వయంతో వృత్తిలో కొనసాగుతూ అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.

# వ్యభిచార గృహంపై దాడులు

### పట్టణ సీఐ బోణం ఆదిప్రసాద్, ఎస్సై బాదం శ్రీనివాస్ సారథ్యం

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణ సిఐ గా ఇటీవల చార్జ్ తీసుకున్న సిఐ ఆది ప్రసాద్ అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్న వారిపై,విచ్చలవిడిగా రహదారులపై మద్యం సేవిస్తున్న వారిపై, గంజాయి అమ్మకాలు, వ్యభిచార గృహాలపై నిర్విరామంగా దాడులు చేస్తున్నారు. పట్టణంలోని పాతూరుప్రాంతంలో ఒకఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పట్టణ సీఐ బోణం ఆదిప్రసాద్ తన సిబ్బందితో ఆఇంటిపైదాడులు నిర్వహించారు. ఈదాడుల్లో ఒక విటుడు, ఒక మహిళను, నిర్వాహకుడుని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దాడుల్లో పట్టణ ఎస్ఐ బాదం శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# జుత్తిగ సొసైటీ పరిధిలోని రైతులకు విలువైన సేవలు

### చైర్మన్ వీరవల్లి రాంబాబు

**పెనుమంట్ర,మేజర్‌న్యూస్** :జుత్తిగ సోసైటీ పరిధిలోని రైతులకు విలువైన సేవలు అందించి, ప్రగతి పథం లో నిలుపుతానని పి.ఎ.సి.ఎస్. చైర్మన్ వీరవల్లి రాంబాబు అన్నారు.శనివారం సాయంత్రం స్థానిక సొసైటీ భవనం లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు సభ్యులు గుత్తుల శ్రీను, పోతశెట్టి వెంకటరెడ్డి ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయులు పితాని వెంకట్, మండల టి.డి.పి. అధ్యక్షులు వెలగల బుల్లిరామిరెడ్డి,క్లస్టర్ కన్వీనర్ చింతపల్లి రామకృష్ణ, స్థానిక నాయకులు వీరవల్లి సత్యనారాయణ, కూటమి నాయకులు,సోసైటీ రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొమరం భీమ్ యూత్ అధ్యక్షులుగా పద్దం వెంకటకృష్ణ ఎన్నిక





**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** కొమురం భీమ్ యూత్ నూతన అధ్యక్షులుగా పద్దం వెంకటకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం జీలుగుమిల్లిలో కొమురం భీమ్ యూత్ సభ్యులు సమావేశం నిర్వహించినూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. నూతన అధ్యక్షులుగా పద్దం వెంకటకృష్ణ, ఉపాధ్యక్షులు తామ సింగన్న దొర, కార్యదర్శి మడకం ధర్మరాజు, జాయింట్ సెక్రటరీ బోగ్గం రాంబాబు, ట్రెజరర్ లూకా రామ్ కుమార్, ఆర్గనైజింగ్ యాక్షన్ కమిటీ, కోరం బుజ్జి, మొడియం సాయి, చింతం పుల్లారావు,పర్షిక రమేష్, యుకా యశ్వంత్, మడకం తమన్న దొర,పొట్టా రాంబాబు,రాజ్ కుమార్ మడకం బుచ్చిరాజుని ఎన్నుకున్నట్లు నూతన అధ్యక్షులు పద్దం వెంకటకృష్ణ తెలిపారు. నూతనంగా ఏర్పడిన కొమురం భీమ్ యూత్ కమిటీకి గిరిజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ యూత్ సభ్యులు, స్థానికులు శుభాకాంక్షలు తెలిపారు.

# కొయ్యేటిపాడు సొసైటీ ప్రగతికి కృషి

### నూతన చైర్మన్ పాలా భోగేశ్వరరావు



**పెనుమంట్ర, మేజర్ న్యూస్** :కొయ్యేటి పాడు సహకార వ్యవసాయ సొసైటీ ప్రగతికి కృషి చేస్తానని నూతన చైర్మన్ పాలా భోగేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక సోసైటీ ప్రాంగణంలో జరిగిన ప్రమాణ స్వీకారం సభలోఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా చైర్మన్‌గా పాలా భోగేశ్వరరావు, సభ్యులుగా సత్తి భామి రెడ్డి, పమ్మి సంజీవరావు ప్రమాణం చేశారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి,కార్యదర్శి మురళీ,మాజీ జెడ్పిటిసి సత్తి ఆది నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసి కర్రి ఈశ్వర వెంకట రెడ్డి, సొసైటీ కార్యదర్శి కర్రి సతీష్ రెడ్డి, కూటమి నాయకులు, సొసైటీ రైతులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడిని కాపాడిన పోలీసులు

**బుట్టాయిగూడెంఎమేజర్‌న్యూస్:** జీవితం అనేది సమస్యల పరిష్కారానికి గమ్యస్థానమని, జీవితం ముగింపు కాదని ఎస్సై ఉమామహేశ్వర రావు తెలిపారు.మండలంలోని పైడకుల మామిడిగ్రామానికిచెందిన యండపల్లి పవన్‌కళ్యాణ్ తనప్రేమ వైఫల్యం చెందడంతో ఆత్మహత్యకు యత్నించినట్లు ఆయన తెలియజేశారు. డయల్ 112కి సమాచారం అందించటంతో అక్కడ సిబ్బంది స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల 34 నిమిషాలకు సమాచారం ఇవ్వడంతో కేవలం 15 నిమిషాల్లో కాలువ వద్దకు చేరుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న వ్యక్తిని గుర్తించి కాపాడినట్లు పేర్కొన్నారు. యువకుడికి సంఘటన స్థలంలోనే మానసిక కౌన్సిలింగ్ నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం బుట్టాయిగూడెం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. ప్రతి సమస్యకి పరిష్కారం ఉంటుందని ఏదైనా సమస్య వస్తే డయల్ 112కి ఫోన్ చేసి సాయాన్ని పొందవచ్చని సూచించారు.ప్రజలకు సహాయ చేసేందుకు కంట్రోల్ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని ఆయన వివరించారు.



# వైభవంగా మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

## చైర్మన్‌గా మంగా రమేష్, వైస్ చైర్మన్‌గా ముత్యాల సత్యనారాయణ





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం మార్కెట్ యార్డులో ఆదివారం ఉదయం వైభవంగా మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణస్వీకారం మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి గోపాలకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా తాడేపల్లిగూడెం మిలటరీ కాలనీకి చెందిన చాపల మంగా రమేష్, వైస్ చైర్మన్ గా జగన్నాథపురానికి చెందిన మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్యాల వీర వెంకట సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. కామిశెట్టి శ్రీనివాస్, కాజులూరు దుర్గా మల్లేశ్వరరావు, కొవ్వూరి లక్ష్మణరెడ్డి, దూదేకుల పెద దస్తగిరి, మద్దాల లక్ష్మీ ప్రసన్న, సామినేని సత్యవతి, మాదాసు నిహారిక, బూర్ల దుర్గ, వల్లేపల్లి గోపాలకృష్ణ, వాసా గణపతి, కళ్యాణం రామచంద్రరావు, కావులూరి పరిమళ డైరెక్టర్లుగా, కో ఆప్షన్ మెంబర్ గా అడపా ప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంవత్సరం పాటు జరిగిన పాలనపై అభివృద్ధిపై బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి ఏదైతే ఉందో అంతకు మించి కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంలోనే పూర్తి చేసిందని దీనికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మల సహాయ సహకారాలతో ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు పవన్ కళ్యాణ్ కృషిచేశారని అన్నారు. ఏడు కోట్ల రూపాయల నిధులు ఉన్న మార్కెట్ యార్డును ఎన్డీఏ పాలనగా సాగించాలే కానీ, పార్టీల పరంగా పాలన సాగితే సంవత్సరంలోపే కొత్త పాలక వర్గాన్ని నియమించవలసి వస్తుందని బొలిశెట్టి సూచించారు. భవన, నిర్మాణ కార్మిక సంఘాల చైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ గోతులమయంగా ఉన్న రోడ్లను కూటమి ప్రభుత్వం రాగానే ముందుగా ఆ గోతులను పూడ్చామని రానున్న కాలంలో రహదారులు మరింత సౌకర్యంగా ఉండేలా ఏర్పాటు కూటమి ప్రభుత్వం చేస్తుందని రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, కుల సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాలను వివరించారు. బిజెపి నియోజకవర్గఇన్చార్జి మాట్లాడుతూ175 నియోజక వర్గాల్లో అవినీతి లేని పాలన జరుగుతున్న నియోజక వర్గాలలో తాడేపల్లి గూడెం మొదటి స్థానంలోఉంటుందనిఅన్నారు. ఎమ్మెల్యే సొంత డబ్బులను సైతం ప్రజలకోసం వెచ్చిస్తున్నారని తెలియజేశారు. ప్రధానమంత్రిని నరేంద్రమోడీ,కేంద్రమంత్రి శ్రీనివాసవర్మల సహకారంతో అమరావతి పోలవరంవిశాఖపట్నం రైల్వే స్టేషన్లో ఎయిర్పోర్టు అభివృద్ధి చెందుతున్నాయని వారినిగౌరవించవలసినఅవసరంఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గోరింటాడ పిఏసిసి అధ్యక్షులుగా బోడపాటి





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండలంలో గోరింటాడ గ్రామం నందుగల ది గోరింటాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన అధ్యక్షులుగా బోడపాటి వెంకటనారాయణ నియమితులయ్యారు, సభ్యులుగా చెల్లుబోయిన సహదేవుడు, సిరి మామిళ్ళ మన్మధరావులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా అధ్యక్షులు వెంకటనారాయణ మాట్లాడుతూఈ సంఘాన్ని బలోపేతం చేసి రైతులకు అన్ని విధాల రుణాలు మంజూరు చేయడం, అవినీతి లేకుండా పనిచేస్తానని ,జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా పదవికి మంచి పేరు తీసుకొస్తానని అన్నారు, పలువురు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అధ్యక్షులు వెంకటనారాయణ ను సభ్యులను సత్కరించారు, సత్కరించిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు పాలకొల్లు ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి వెంకట నరసింహారావు, గండేటి వెంకటేశ్వరరావు,కావలి శ్రీనివాసరావు,నారినప్రతాప్ రామా నాయుడు, మండెల బుజ్జి, మండేల వీరరాఘవులు పాల్గొన్నారు,

# రాజ్ ట్రస్ట్ సేవలు పేద విద్యార్థులకు వరం

## ఎంపీపీ సోనీ




**నరసాపురం, మేజర్‌న్యూస్:** గత 20 ఏళ్లుగా పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, బ్యాగులు అందిస్తున్న రాజ్ ట్రస్ట్ సేవలను ఎంపీపీ మైలా బత్తుల సోనీ ప్రశంసించారు.

ఇటీవల మండలంలోని సీతారాంపురం, మల్లవరం లంక గ్రామాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద విద్యార్థులకు ట్రస్టు ద్వారా పుస్తకాలను అందించారు. తాజాగా ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో 300 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ట్రస్ట్ అధ్యక్షులు గంటా రాజ్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ, భీమవరం, పాలకొల్లు, నరసాపురం ప్రాంతాల్లోని వేలాది మంది పేద విద్యార్థులకు 20 సంవత్సరాలుగా పుస్తకాలు ఉచితంగా ఇస్తున్నట్లు తెలిపారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక అధ్యక్షులు గంట సుందర్ కుమార్, మాజీ ఏఎంసీ చైర్మన్ దొండపాటి స్వాములు, న్యాయవాదులు ఇన్జేటి జాన్ కెనడి, మెల్లి మెల్లి జోసెఫ్, సోడా దాసు శ్రీధర్, కౌన్సిలర్లు జిల్లెల్ల దిలీప్, అ డిదల శ్యామల, చిర్రా కాంతమ్మ, సునీత, దళిత నాయకులు కాకిలేటి ఆనందకుమార్, వర్ధనపు సుధాకర్, నల్లి జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా నాయకురాలు సత్యనారాయణమ్మకు

# పలువురి పరామర్శ



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** మండలంలోని చించినాడ గ్రామానికి చెందిన ఐద్వానాయకురాలు పెచ్చేటి సత్య నారాయణమ్మ గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.ఆదివారం చించినాడ మహిళా సంఘం నాయకులు ఆమెను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు జిల్లెల్ల ప్రశాంతి, ముస్కూడి జయశ్రీ, తెన్నేటి రూతమ్మ, చుట్టుగుళ్ళ సత్యవతి, శెట్టి మి నాగమణి, పల్లేరు సుభద్ర,శెట్టి మిఅనసూయ,రాపాక బొజ్జమ్మ, తెన్నేటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాంకు ఘన నివాళులు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక వీవర్స్ కాలనీ నందు ఏ.పీ.జే అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయనని స్మరించు కుంటూ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన న్యాయవాది వైఎస్ఆర్సీపీ స్టేట్ మహిళా విభాగం జనరల్ సెక్రటరీ కర్రా జయ సరిత. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ తమిళ నాడులో అతిసామాన్యమైన మైనార్టీ కుటుంబంలో జన్మించి, చిన్నతనం నుండి ఎన్నో కష్టాలు పడుతూ పేపర్ బాయ్గా పనిచేసే పేదరికం అడ్డురాదుచదువుకి అన్న నిర్వచనంతో ప్రపంచ స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తిత్వం గల మహనీయుడు అబ్దుల్ కలాం అని అన్నారు.

# పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక



**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం మొగల్తూరు శాఖకు ఎన్నిక ఏకగ్రీవమైంది. ఎన్నికల అధికారిగా కే ప్రసన్న కుమార్ నామినేషన్ల స్వీకరించారు. 2025నుండి 28 సంవత్సరంవరకుఈకార్యవర్గం కొనసాగనుంది.ఒక్కొక్క పదవికి ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి ప్రసన్నకుమార్ ప్రకటించారు. అధ్యక్షులుగా పోడూరుజూనియర్ అసిస్టెంట్ఏదేని కుమార్, ఉపాధ్యక్షులుగా నర్సాపురం పిఆర్ డివిజన్ ఆర్.ఎస్.ఆర్.పి. కుమార్, కార్యదర్శి గా మొగల్తూరు మండలంఎం ఎస్ ఎస్ ఎన్ శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శిగా ల్యాబ్ సహాయకులు ఎలమంచిలి మండలం వి.శ్రీనివాస రావు,ట్రెజరర్ గా మొగల్తూరు కి చెందిన వివిఎస్సి హెచ్ వర్మ, జిల్లా కౌన్సిలర్ గా మొగల్తూరు మండల ఏవో ఎస్ యన్ యస్ హెచ్ శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ 2గాపిఆర్‌డివిజన్ టైపిస్ట్ పి.ఫణిరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని నరసాపురం, మొగల్తూరు ఎంపీడీవోలు జీవీఎస్‌రామ కృష్ణంరాజు,త్రిశూలపాని అభినందించారు.

# ఏఎంసి కమిటీలో బిజెపికి మొండి చెయ్యి

### నేడు జరిగే ప్రమాణస్వీకారాన్ని బాయ్ కాట్ చేద్దామంటున్న బిజెపి శ్రేణులు?

### రాబోయే రోజుల్లో న్యాయం చేస్తామని ఎమ్మెల్యే బొలిశెట్టి హామీ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మార్కెట్ కమిటీలో బిజెపికి అన్యాయం జరగడంపై తీవ్ర విమర్శ చేశారు. ఓసి మహిళకు డైరెక్టర్ పదవి ఇస్తానని తెలియజేశారని, అందుకు కడియద్దకు చెందిన ఒక మహిళ పేరు ప్రతిపాదించామని తెలిపారు. కానీ ఆ కమిటీలో ఆమె పేరు రాకపోవడం బిజెపి శ్రేణులకు తీవ్ర మనోవేదనకు గురి చేసిందని తాతాజీ తన బాధను వ్యక్తపరిచారు. జనసేన,టిడిపి కి మధ్య గ్యాప్ తో బిజెపి కి అన్యాయం జరిగిందని,ఇదే విషయమై జిల్లా అధ్యక్షులకు, కేంద్రమంత్రి వర్మ దృష్టికి తీసుకు వెళ్లినప్పటికిని మార్పు రాలేదని బాధపడ్డారు. జిల్లాలో అన్ని మార్కెట్ యార్డులలో బిజెపికి ఒకరికి లేక ఇద్దరికి సముచిత స్థానం కల్పించగా తాడేపల్లిగూడెంలో పిలిచిపరాభం చేశారంటూ కార్యకర్తలు తనను నిందిస్తున్నారని బాధపడ్డారు. ఇప్పటివరకు మా కార్యకర్తలు చాలా అసహనంగా ఉండగా ఆదివారం జరిగే ప్రమాణ స్వీకారం వెళ్లకూడదని కార్యకర్తలు తనపై ఒత్తిడి తెచ్చారు అంటున్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాత్రం కంగారు పడొద్దు అంటూ మరొక దాంట్లో న్యాయం చేస్తామని చెప్తున్నారు. ఇదే విషయాన్ని కార్యకర్తలు వినే రీతిగా లేరని ఏది మా అభిప్రాయాన్ని బహిరంగంగా చెబుదామనుకుంటున్నామని 'సూర్య' ప్రతినిధికి తెలిపారు.

# కూటమి ధర్మాన్ని పాటించండి

### ఏఎంసి ప్రమాణస్వీకారంలో బిజెపి ఇన్చార్జ్ ఈతకోట తాతాజీ



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** మార్కెట్ యార్డ్ ప్రమాణస్వీకారం మహోత్సవంలో వేదికను పంచుకున్న బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ భావోద్వేగంతో మాట్లాడారు. కూటమి ధర్మాన్ని పాటించి పదవుల పందేరం జరగాలని సభా వేదిక నుండి శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి కి సూచించారు. ఘనంగా నిర్వహించిన ర్యాలీలో కానీ, సభా వేదికను పంచుకున్న డైరెక్టర్లు గాని ప్రధానమంత్రి నరేంద్ర మోడీని, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మను విస్మరించారని, కనీసం వారి ఫోటోలను సైతం కొన్నిచోట్ల ఫ్లెక్సీలో వేయలేదని, కార్యకర్తలు మనోవేదనను అర్థం చేసుకోవాలని రానున్న కాలంలో కూటమి ముఖ్య నాయకులు సమావేశమై తదనంతరం తీసుకోవలసిన చర్యలపై ఆలోచించాలని సూచించారు. మధ్యలో జనసేన నాయకులు అడబాల నారాయణమూర్తి అడ్డు చెప్పే ప్రయత్నం చేయగా దానిని సైతం వేదిక మీద నాయకులు నిలువరించారు. జిల్లాలో ఉన్న అన్ని మార్కెట్ యార్డ్ కమిటీలలో బిజెపికి ఒకటి నుండి రెండు వరకు డైరెక్టర్ల పదవులు అందించారని, కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ ఏడు నియోజకవర్గాల్లో తాడేపల్లిగూడెం నియోజకవర్గానికి పెద్ద పేట వేస్తే, ఇక్కడ బిజెపికి ఒకసీటుకూడా ఇవ్వలేక పోయారని కార్యకర్తల ముందుతాను సమాధానపరచు కోలేక ఈ సమావేశానికి వచ్చి బహిరంగంగా అందరికీ తెలియజేస్తున్నానన్నారు.నాలుగు మాసాలుగా నలుగుతున్న ఈ సమస్యపై తెలుగుదేశం నాయకులు రామరాజు, కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మతో తాను చర్చించిన ఫలితం రాలేదని అన్నారు. కూటమి నాయకులు అడిగిన విధంగా మహిళా ఓసి పేరు ఇవ్వమన్నారు.

కడియద్ద గ్రామానికి చెందిన ఓసి మహిళ పేరు కమిటీ సభ్యులకు అందజేసినప్పటికీ, జాబితా లో బిజెపి మహిళ పేరు కనబడకపోవడం బిజెపి శ్రేణులను విస్మయానికి గురిచేసిందని తాతాజీ అన్నారు. దేశానికి రాష్ట్రానికి చివరకు నియోజకవర్గానికి అభివృద్ధి ప్రదాత ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ లే,అని అటువంటి వారి ఫోటోలను రానున్న కాలంలో ఫ్లెక్సీలో ఉండేలాగా కచ్చితంగా చూడాలని నాయకులకు సూచించారు.

## సత్యవరం సొసైటీ అభివృద్ధికి గత అనుభవంతో కృషి ..

### నూతన చైర్మన్ మైగాపుల నాగ వెంకట శ్రీ రాములు (రాము)



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్**:సత్యవరం సొసైటీ అభివృద్ధికి గతంలో ఈ పదవి నిర్వహించిన అనుభవంతో సహ సభ్యులతో కలసి కృషి చేస్తానని నూతన చైర్మన్ మైగాపుల నాగ వెంకట శ్రీరాములు (రాము) అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక పి.ఎ.సి.ఎస్. ప్రాంగణంలోజరిగిన కార్యక్రమంలో చైర్మన్‌గా రాము,సభ్యులుగా దిగుమర్తి వేణు, కట్టా సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు.ఈకార్యక్రమంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ తనయులు పితాని వెంకట్, టిడిపి. మండలకమిటీఅధ్యక్షులు వెలగలబుల్లి రామిరెడ్డి, కూటమి నాయకులు, సోసైటీ రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

## మొగల్తూరులో "సుపరిపాలన తొలి అడుగు"



**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** మండలంలోని భవానికాలనీలో "సుపరిపాలన తొలిఅడుగు" కార్యక్రమాన్ని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. గుబ్బల నాగరాజు అధ్యక్షతన జరిగింది.ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి ఆవశ్యకతలు, ఆశయాలను గుర్తించారు.ఈ కార్యక్రమంలో మొగల్తూరు టౌన్ అభ్యక్షులు బొల్లా నారాయణ విఠల్ (చంటి), మాజీ ఎంపీపీ కత్తిమండ ముత్యాలరావు, పాల రాంబాబు, పిఎంఎ రాజు, గుబ్బల చిన నాగరాజు, డొల్ల రత్నం రాజు, కౌరు నాగేశ్వరరావు, పితాని శేఖర్, వెలిది పుల్లారావు, పెచ్చెట్టి నాగేశ్వరరావు, గుండు రాజా, జంపా పవన్, సరిహద్దుల దావీదు, బళ్ల శ్రీను, కామేశ్వరరావు, యలమంచలి విజయ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిల్ల పూడి సొసైటీ అధ్యక్షులుగా కామిశెట్టి రంగారావు



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** మండలంలో తిల్లపూడి గ్రామంలోని నేతలు ఏ పార్టీలో ఉన్నా గ్రామ అభివృద్ధికి పార్టీ భేధాలు లేకుండా కృషి చేస్తున్నారని నరసాపురం ఆర్డీవో దాసి రాజు చెప్పారు. తిల్లపూడి సొసైటీ అధ్యక్షులుగా కామిశెట్టి రంగారావు ప్రమాణ స్వీకారంలో ఆర్డీవో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లాలో 9కోట్ల టర్నోవర్‌తో తిల్లపూడి ముందంజలో ఉందని మంత్రి నిమ్మల, టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు అయ్యప్ప నాయుడు సహకారంతో మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ఈ సందర్భంగా కామిశెట్టి రంగారావు మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని మంత్రి రామానాయుడు ఎంతో నమ్మకంతో అధ్యక్ష పదవి ఇచ్చారని, రైతులకు రుణాలు ఇచ్చే విషయంలో, ఎరువులు సకాలంలో అందేలా చూస్తానని, సొసైటీ ద్వారా రైతులకు వచ్చే అన్ని రాయితీలు నిష్పక్షపాతంగా అందజేస్తానని అన్నారు

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎడ్ల దుర్గా కిషోర్, ఉన్నమ్మట్ల కపర్ది, పాముల రజిని కుమార్, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఇంటి శ్రీరాముడు, నడపన గోవిందరాజులు నాయుడు, నడపన జగపతిరావు, ద్రాక్షారపు జ్యోతి, బిజెపి నాయకులు రావూరి సుధా, తదితరులు రంగారావును సత్కరించారు,

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మహిళా వైద్యానికి ఆర్థిక సహాయం



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** అంబేద్కర్ యూత్ సభ్యులు అనారోగ్యానికి గురైన మహిళకు వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు.జీలుగుమిల్లి గ్రామంలో రామన్న పాలెం కాలనీలో ఓమహిళ అనారోగ్యానికి గురికావడంతో ఆమె వైద్య ఖర్చులకు అంబేద్కర్ యూత్ సభ్యుల సహకారంతో వసూలు చేసిన రూ.15 వేలు నగదును ఆమెకు అందించారు. మహిళ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని తెలిసి స్పందించిన ప్రతి ఒక్కరికి అంబేద్కర్ యూత్ సభ్యులు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో యూత్ ప్రెసిడెంట్ దారా మనోజ్ ఇతర సభ్యులు చేస్తున్న కృషిని గ్రామస్తులు ప్రశంసిస్తూ అభినందించారు.

## ఫోటో గ్రాఫర్స్ నూతన కార్యవర్గం



**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు నియోజకవర్గ ఫోటో, వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక ఆదివారం సాయంత్రం స్థానిక ట్రావెల్స్ బంగ్లా నందు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సంఘ గౌరవ అధ్యక్షులుగా కసగాల శ్యాం సువర్ణరావు, నరహరశెట్టి శ్యామ్ బాబు, సంఘ అధ్యక్షుడిగా దుర్గం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చాబెత్తిన ప్రేమ్ కిరణ్, కార్యదర్శిగా కొచ్చర సుకుమార్, ఉప కార్యదర్శిగా వాసుపల్లి సతీష్ కన్నా, కోశాధికారిగా, ఘంటసాల రామకృష్ణ, సంఘ పిఆర్ఓగా సభ్యులుగా కసగాల సుమంత్ బాలాజీ, కార్యవర్గ సభ్యులుగాబోడావుల నాగరాజు, పండరెడ్డి శివ వరప్రసాద్, అంబటి హర్ష వర్ధన్, బట్టేలంక అయ్యప్ప, ఏకుల వేణు, ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ వృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ఫోటోగ్రాఫర్స్ వృత్తిలో అందరూ కలసి సమన్వయంతో వృత్తిలో కొనసాగుతూ అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు.

# నిరుపేద,నిర్భాగ్యులకు విలువైన సేవలు

### ప్రముఖ,రచయిత సీనియర్ జర్నలిస్టు ఎన్.కె.నాగేశ్వరరావు

**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** సమాజంలో నిరుపేద, నిర్భాగ్యలకు విలువైన సేవలు అందిస్తూ వికసిత సమాజం కోసం మానవతా సంస్థ పురోగతి లో ఉందని ప్రముఖ రచయిత, సీనియర్ జర్నలిస్ట్ యన్. కె.నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం మార్టేరులోని మండల మానవతా కార్యాలయంలో జరిగిన మాస ప్రణాళికాకార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మండలశాఖఅధ్యక్షులు శిరంవిశ్వనాథం అధ్యక్షత వహించారు. మరో ముఖ్య అతిధి యోగా గురువు రంజిత్ గురూజీ మాట్లాడుతూ యోగా వల్ల ఆరోగ్యం,ఆనందం కలుగు తాయని, మానవతా విలువలు పెరుగుతాయని అన్నారు.

ఈ సందర్భంగా ఇద్దరు ప్రమాద భాదితులకు సంస్థ తరుపున ఆర్థిక సహకారం అందించారు.అనంతరం ముఖ్య అతిథులు ఇద్దరినీ సంస్థ తరుపున సన్మానించారు.ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి బండి ప్రసాద్, కోశాధికారి అమృత వాక్కుల, పూర్వ అధ్యక్షులు కర్రి కృష్ణా రెడ్డి, సంస్థ ప్రతినిధులు బాణాల శ్రీనివాస రావు, కడలి సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ కర్రి వేణుబాబు, నర్సాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి,చదువుల వెంకట నరేంద్ర, పడాల జగన్నాథ రెడ్డి, శ్రీనివాసుల మురళీ కృష్ణ తదితరులు ప్రసంగించారు.పలువురు మానవతా సభ్యులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం





**– జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల శ్రీనివాస్**

**నర్సాపురం,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం పనిచేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది వనమాల శ్రీనివాస్ తెలిపారు. సంఘాన్ని బలోపేతం చేయటంలో భాగముగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో పర్యటిస్తూ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం విశాఖపట్నంలో నూతన కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ బిసి జనగణతో బాటు సమగ్ర కుల గణన చెయ్యాలని, దేశ జనాభ లో 54శాతం ఊన్న బిసి లకు చట్ట సభలో 50శాతం రాజకీయ రిజర్వేషన్ లు కేటాయించలాని సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు శ్రీనివాస్ వివరించారు. ఆదివారం నర్సాపురంలో ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడారు. కేంద్రం లో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చెయ్యాలని, ఓబీసీ క్రిమిలేయర్ విధానాన్ని రద్దు చెయ్యాలని, బిసి రక్షణ చట్టం ఏర్పాటు చెయ్యాలని, మహిళ రిజర్వేషన్ 33శాతంలో బిసి మహిళాలకు 50శాతం రిజర్వేషన్ కేటాయించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురానున్నట్లు తెలిపారు. బీసీలను ఎన్నికలలో మాత్రమే రాజకీయ నాయకులు ఉపయోగించుకుని అనంతరంపక్కన పెడుతున్నారని,బీసీలకు రాజ్యాధి కారం దిశగా అడుగులు వేసేందుకు రాష్ట్రమంతా పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము లో రాయలసీమ లో కమిటీలు పూర్తి చేసి,ప్రస్తుతం ఉత్తరాంధ్రలో,అనకాపల్లి, విశాఖపట్నం ,విజయ నగరం, శ్రీకాకుళంలో కమిటీలు పూర్తి చెయ్యటం జరిగిందని,అన్ని జిల్లాలలోనూ కమిటీల నియామకం పూర్తయిన అనంతరం కార్యాచరణ రూపొందిస్తామన్నారు. విద్యావంతులు, మేధావులు,సామాజిక వేత్తలతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావలసిన హక్కులను సాధించుకునేందుకు సంఘం తరఫున పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.

## రూ.2 లక్షల సిఎం సహాయ నిధి అందజేసిన మంత్రి పార్థసారథి



**నూజివీడు,మేజర్ న్యూస్ :** పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు కేటాయించిందని,అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆదివారం చాట్రాయి మండలం తుమ్మగూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఇటీవల వైద్యం చేయించుకొని ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆర్జి పెట్టుకున్న నలుగురు కుటుంబాలకు ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి సుమారు, రూ:2 లక్షల చెక్కులను బాధిత కుటుంభాలకు అందజేశారు. ఈ గ్రామానికి చెందిన పలువురు వైద్యం చేయించుకొని బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకోగా నేడు బాధితులకు చెక్కులను అందజేశారు.

గతంలో వైద్యం చేయించుకున్న వారు వైద్యం చేయించుకున్న బిల్లులను తమ కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మనస్థాపనతో మహిళ ఆత్మహత్య



**మండవల్లి,మేజర్ న్యూస్ :** కుటుంబ సభ్యులతో చిన్న మాట మాట పెరిగి మనస్థాపనతో మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మండవల్లి మండలం రుద్రవరం గ్రామానికి చెందిన రంగమ్మ (45) భర్త పిల్లలతో కలిసి జీవిస్తుంది. కుటుంబ సభ్యులు ఆమెను కూలి పనులకు వెళ్ళవద్దని ఇంటి వద్దనే ఉండమని తాము కష్టపడతామని అన్నారు దీంతో రంగమ్మ మనస్తాపం చెంది పందికొక్కులకు వేసే టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కి తరలించగా మృతి చెందింది. మృతదేహాన్ని ఏలూరు మార్చురీలో భద్రపరిచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్





**– విగ్రహ ఆవిష్కరణలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి**

**చాట్రాయి,మేజర్ న్యూస్:** చాట్రాయి మండలం తుమ్మగూడెం గ్రామంలో నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ,కె డి సీసీ చైర్మన్ నెట్టెం రఘురాం పాల్గొన్నారు.అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం నినాదంతో టిడిపిని స్థాపించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలక పగ్గాలు చేపట్టి ఢిల్లీ గద్దెను సైతం వణికించిన నాయకుడు నందమూరి తారక రామారావు అన్నారు.తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే రాష్ట్రంలో పాలక పగ్గాలను చేపట్టి సంక్షేమ పథకాల అమలును ఎలా చేయాలో చేసి చూపి జాతీయ రాజకీయాలను సైతం ప్రభావితం చేసిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు,ఆయన ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం నేటికీ వారి పాలనను గుర్తుచేస్తుందన్నారు,కూడు, గుడ్డ నీడను పేదలకు అందించిన నాయకుడు ఎన్టీఆర్ అన్నారు, స్త్రీలకు ఆస్తి హక్కు కల్పించిన మహానుభావుడు, బడుగు బలహీన వర్గాలకు చట్ట సభల్లో ప్రవేశం కల్పించి రాజకీయ చైతన్యం తెచ్చిన నాయకుడు ఎన్, టి, ఆర్, పార్టీ స్థాపించిన 9 నెలల్లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు ఎన్,టి, ఆర్, అని కొనియాడారు. తాత ఎన్టీఆర్ తండ్రి చంద్రబాబు రాజకీయ వారసత్వ బాటలో నడుస్తున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో ఐటీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్‌లను స్థాపించే విధంగా పాలన ముందుకు సాగుతున్నారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## వర్షాలు పడాలి పంటలు ఎక్కువగా పండాలని పూజలు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:** మండలంలోని రెడ్డి గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ కనకదుర్గ అన్నపూర్ణ విశ్వేశ్వర స్వామి వారి ఆలయం నందు ఆదివారం వర్షాలు బాగా పడాలి, పంటలు బాగా పండాలని (జాలాదివాసం) వరద పాశం నిర్వహించారు. గ్రామంలోని భక్తులు వచ్చి ఈ కార్యక్రమం నిర్వహించారు.

## నేడు రామసింగవరం ఫీడర్‌లో విద్యుత్‌కు అంతరాయం

**పెదవేగి,మేజర్ న్యూస్ :** పెదవేగి మండలం, పెదవేగి సెక్షన్ పరిధిలో గల 132 కేవీ పెదవేగి నుండి వెళ్లే 33 కేవీ రామసింగవరం ఫీడర్‌లో నూతన లైను నిర్మించుట కొరకు ఈనెల 28వ తేదీ సోమవారం29వ తేదీ మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సంఫరా నిలుపుదలచేయబడునని తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఏలూరు ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక రామసింగవరం పరిధిలో గల వ్యవసాయ బోరు బావులుకు విద్యుత్ ముందుగా అంటే తెల్లవారుజామున 3 గంటల నుండి 9 గంటల వరకు,మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అంటే రెండు విడతలగా రైతులకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని కావున రైతు సోదరులు గమనించి సహకరించవలసిందిగాఆయన కోరారు.గృహ వినియోగదారులకు ఎటువంటి అంతరాయం కలగదని, కూచిం పూడి సబ్ స్టేషన్ నుండి మైలార్ ఫీడర్ ఫీడర్ కు అంతరాయం ఏర్పడుతుందని తెలియజేశారు.

## ఆదానీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి

**– నేటి నుండి ఇంటింటి ప్రచారం, సంతకాల సేకరణ**

**– ప్రజావేదిక సమావేశంలో వామపక్ష పార్టీల నాయకుల పిలుపు**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఉద్యమించాలని వామపక్ష పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. ఆదానీ లాంటి కార్పొరేట్ కంపెనీలతో కుమ్మక్కై వినియోగ దారులకు భారంగా మారబోతున్న స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వ్యతిరేకిస్తూ ప్రజలు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆదివారం జరిగిన ప్రజా వేదిక సమావేశంలో వారు ప్రసంగించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణ చైతన్య,సిపిఐ(ఎం.ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు(యు.వి) సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.రవి ప్రసంగించారు. స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా, పెంచిన ట్రూ ఆఫ్ చార్జెస్, ఇతర భారాలకు వ్యతిరేకంగా ప్రజా వేదిక ఆధ్వర్యంలో ప్రచురించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే అనేక రకాల పన్నుల భారాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల పైన కార్పొరేట్ కంపెనీల కోసం విద్యుత్ ఛార్జీల రూపంలో. మోయలేని భారాలు ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోపుతున్నాయని విమర్శించారు.ఈ సమావేశంలో సిపిఐ నాయకులు బండి వెంకటేశ్వరరావు, సిపిఎం నగర కార్యదర్శి పంపన రవి,ఐ.ఎఫ్.టి.యు.జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి. ప్రసాద్ ఎఐటియుసి నాయకులు శ్రీనివాస్ డాంగే,పి. కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# 16, 23వ డివిజన్‌లకు జనసేన నూతన కమిటీలు




ఏలూరు,మేజర్ న్యూస్ :జనసేన పార్టీ ఏలూరు నగరంలో 16 మరియు 23 వ డివిజన్లకు నూతన కమిటీలను ఆదివారం ప్రకటించింది. ఈ రెండు కమిటీలను ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా 16 వ డివిజన్‌కు రావూరి దుర్గా మోహన్‌ను ఇంచార్జీగా, కోరాడ రాజును అధ్యక్షుడిగా, 23వ డివిజన్‌కు కుప్పాల పూర్ణ చంద్రశేఖర్ (చందు)ఇంచార్జీ గా, పోట్రు నారాయణ రావును డివిజన్ అధ్యక్షుడిగా నియమించారు. అలాగే 16వ డివిజన్‌కు శ్రీకాకుళం రాజేష్, గొల్లపల్లి బ్రహ్మం శ్రీనులను ఉపాధ్యక్షులుగా, జోజపు నగేష్‌ను సెక్రటరీగా, ఆలూరి సురేష్, గోవాడ రాములను జాయింట్ సెక్రటరీలుగా, దండ అనాల్ కుమార్, జోజపు రామ కృష్ణను అధికార ప్రతినిధిలుగా, సయ్యద్ వసీం అక్రమ్ ట్రెజరర్‌గా, మధ్యాహ్నపు చిరంజీవిని సమన్వయకర్తగా, మాగంటి నాగేంద్ర ఆర్గనైజర్‌గా, మల్లా సంతోష్ ప్రచార కార్యదర్శిగా, 23 వ డివిజన్‌కు గండికోట శేషు, యడవల్లి నాగలక్ష్మి ఉపాధ్యక్షులుగా, జి.శేషు యువజన విభాగ అధ్యక్షుడిగా, గండికోట మణికంఠ సెక్రటరీగా, గండికోట లీలా కుమార్, రెడ్డి రాజశేఖర్ జాయింట్ సెక్రటరీగా, కగ్గా కుమార్, తాడిశెట్టి నాగబాబు అధికార ప్రతినిధులుగాను ఎన్నుకున్నారు. ఈ రెండు కమిటీలను ఏకగ్రీవంగా ప్రకటించారు. ఈ రెండు కమిటీలు ఏర్పాటైన అనంతరం నూతన డివిజన్ కమిటీలతో వీరంకి పండుగారి అధ్యక్షతన జనసేన పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఇందులో డివిజన్ కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయాన్ని లక్ష్యంగా చేసుకుని కార్యాచరణపై చర్చించారు.

# ఘనంగా జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం





**– 'తల్లిదండ్రులే మన సర్వస్వం' అని చాటిచెప్పిన ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల వాలంటీర్లు**

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తి నగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు తమ మానవతా దృక్పధాన్ని, తల్లిదండ్రుల మీద వాత్సల్యాన్ని చాటిచెప్పారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై నాల్గవ ఆదివారం జాతీయ తల్లిదండ్రుల దినోత్సవం జరుపుకుంటామని, ఈరోజు మన జీవితాల్లో వారి ముఖ్య స్థానాన్ని ప్రాముఖ్యతను, ప్రేమను చాటిచెప్పేరోజు అన్నారు. ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కరుణ మాట్లాడుతూ తమ కళాశాల జాతీయ సేవాపథకం అధికారులు, వాలంటీర్లు స్థానిక గంగరాజునగర్‌లో గల ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సీనియర్ సిటిజన్ హోమ్‌లో వున్న శరణార్థులకు, నేషనల్ పేరెంట్స్ డేను పురస్కరించుకుని వృద్ధులకు పోషణార్థం, నిర్వాహకులకు బియ్యం బస్తాలు ఇచ్చారని తెలిపారు. వాలంటీర్లుగా సమాజం పట్ల వారికి వున్న బాధ్యత, తల్లిదండ్రుల మీద పిల్లలకు వుండవలసిన బాధ్యత చాటారు అని ఆమె తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ తమ వాలంటీర్లు చిన్నవయస్సు నుండే సమాజ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తున్నందుకు అభినందిస్తూ తమ సహకారాన్ని ఎల్లప్పుడు కొనసాగిస్తామన్నారు.ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా॥ నల్లమిల్లి శేషారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థలకు వైస్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నా డా॥ నల్లమిల్లి సుగుణారెడ్డి ఈ సందర్భంగా మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం కార్యనిర్వహణాధికారి పి.సురేఖాదేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్. సత్యవతి మరియు వాలంటీర్లను అభినందించారు.

# గ్రామాల్లో అభివృద్ధి కూటమితోనే సాధ్యం





**– టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు**

జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : గ్రామాల్లో అభివృద్ధి కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుంది అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజు జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలో ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులతో కలిసి పాల్గొన్న శేషు గ్రామస్థులతో ప్రభుత్వ పథకాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం గ్యాస్ సబ్సిడీ, రైతులకు ధాన్యం బకాయిలు ఒక్క రోజులోనే ఖాతాలోకి జమ చేయడం, నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఎలా అందుతున్నాయో వారితో మాట్లాడి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు అందుతున్న పథకాలపై సంతృప్తి వ్యక్తం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు అధ్యక్షులు ఎలికే వర ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ రాగాని శ్రీనివాస్, పొల్నాటి సత్యనారాయణ,తడికల దావీదు, తాళ్లూరి వెంకటేశ్వరరావు,దంసెల్లి ఆంజనేయులు, పులపాకుల విజయ్, వీరమల్ల దేవిశ్రీప్రసాద్, పిప్పర లక్ష్మణరావు, పావని పాల్గొన్నారు.

# నేడు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పర్యటన

ఏలూరు,మేజర్ న్యూస్ : 28వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల ఎర్రకాలువ మిగులభూముల సమస్యపై టి.నర్సాపురం,జంగారెడ్డిగూడెం మండలా పరిధిలో జంగారెడ్డిగూడెం మండలం ఏ.పోలవరం కేంద్రంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బి.బలరాం నాయకత్వంలో పర్యటన చేయనున్నారని జిల్లాకార్యదర్శి ఎ.రవి తెలిపారు.

## నేడు వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

ఏలూరు,మేజర్ న్యూస్ : ఈనెల 28వ తేదీన ఏలూరు 1 వ పట్టణం లో గల వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిదిలో స్థంబం,11కెవి లైన్ మార్పిడి పనుల నిమిత్తం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపదల చేయబడునని ఆపరేషన్ సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.యం అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమయములో వెంకన్న ట్యాంక్ సబ్ స్టేషన్ పరిధిలో గల చిరంజీవి బస్ స్టాండ్ ఏరియా, మార్వాడి గుడి, దక్షిణపు వీధి, మార్కండేయ స్వామి గుడి ,రాజ గారి మేడ, దొంగలమండపం రోడ్, పాలతూము సెంటర్ పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని,కనుక వినియోగదారులు సహకరించవలసినదిగా ఆయన కోరారు.

## కారు ఢీకొని రోడ్డు దాటుతున్న యువకుడి మృతి



ఏలూరు,మేజర్‌న్యూస్ : రోడ్డు దాటుతున్న వ్యక్తిని జాతీయ రహదారిలో వేగంగా వస్తున్న కారు ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏలూరు జాతీయ రహదారిలో ఆశ్రమం ఆసుపత్రి ఎదురుగా ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఘటన స్థలానికి చేరుకున్న హైవే సేఫ్టీ సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు అయితే మృతుడి వద్ద మృతుడికి సంబంధించిన ఎటువంటి వివరాలు లభించలేదు. పరారీలో ఉన్న కారు కోసం పోలీసులు సీసీ కెమెరాలు తనిఖీ చేస్తున్నారు.

## ఘనంగా సిఆర్‌పిఎఫ్ 87వ వార్షికోత్సవం



ఎటపాక, మేజర్‌న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల కేంద్రంలో గల సిఆర్‌పిఎఫ్ 212 బెటాలియన్ ప్రాంగణంలో సిఆర్‌పిఎఫ్ 87వ వార్షికోత్సవాన్ని ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో, బెటాలియన్ అధికారులు మరియు సైనికులు అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం కమాండెంట్ క్వార్టర్ గార్డ్‌లో సెల్యూట్ స్వీకరించి, వివిధ రంగాలలో సిఆర్‌పిఎఫ్ సాధించిన విజయాల గురించి మరియు మార్చి 2026 నాటికి ఛత్తీస్‌గఢ్‌లో నక్సలిజం అంతం గురించి చెప్పి, హాజరైన సైనికులకు స్వీట్లు పంపిణీ చేశారు. దీని తర్వాత, క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరారం, పడగూడెం, కిష్టారం, పలాడి, పోటక్‌పల్లి మరియు దబ్బామార్క వంటి అన్ని బెటాలియన్ గ్రామాలలో అధికారులు మరియు జవాన్లు క్రీడలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, స్వీట్లు పంపిణీ చేశారు. దీనితో పాటు, కిష్టారాం మరియు దబ్బామార్కలలో సైకిల్ ర్యాలీ నిర్వహించబడింది, దీనిలో ప్రస్తుత అధికారులు, సబార్డినేట్ అధికారులు మరియు జవాన్లతో పాటు, స్థానిక గ్రామస్తులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు మరియు ఈ చొరవను స్థానిక ప్రజలు ఎంతో అభినందించారు. ఈ సందర్భంగా, 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ, డాక్టర్ సుమిత్ సెహగల్, సెకండ్ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్, డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్, డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ శర్మ మరియు అన్ని అధీన అధికారులు మరియు సైనికులు సమావేశమయ్యారు.

## సారికి సన్యాసిరావు, చంద్రావతి మెమోరియల్ ట్రస్టుచే

# మెగా ఉచిత వైద్య శిబిరం







**భీమవరం,మేజర్ న్యూస్:** భీమవరంలోని శ్రీ రామాలయం రెస్ట్ హౌస్ రోడ్డులో ఆదివారం మెగా హెల్త్ క్యాంప్ జరిగింది. సారికి సన్యాసిరావు, సారికి చంద్రావతి మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సారికి వెంకట్రావు,వైస్ ప్రెసిడెంట్,చీఫ్ ఆప్టొ మెట్రిస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి,ఆర్థోపెడిక్ క్యాంపు నిర్వహించారు. కంటి సమస్యలను కంటి డాక్టర్ సారికి వేద సాయి మహేశ్వరి యశోద హాస్పిటల్ కన్సల్టెంట్ పరీక్షించారు.సుమారు 300 మందికి కంటి సమస్యలపై వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోళ్ళు,కంటి చుక్కలు,విటమిన్ ఏ మందులు పంపిణీ చేశారు. 55 మందికి శుక్లాలు గుర్తించడం జరిగింది. వీరందరికీ కూడా సారికి సన్యాసిరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరుగుతుందని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ సారికి వెంకట్రావు తెలిపారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో ఆర్థోపెడిక్ సమస్యలను డాక్టర్ సారికి కిరణ్ కుమార్ పరీక్షించారు. జాయింట్ పెయిన్స్,షోల్డర్ పెయిన్స్,కీళ్ళ సమస్యలకు ఉచితంగా మందులు ఇచ్చారు. సుమారు 250 మందికి రోగులకు పరీక్షలు చేయడం జరిగింది. అవసరమైన వారికి ఫిజియోథెరపీ చేసి, ఇంటిదగ్గర ఎలా చేసుకోవాలో వారికి నేర్పించడం జరిగింది. ఈమెగాహెల్త్‌క్యాంప్‌ను మాజీ కౌన్సిలర్,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాతూర్పుకాపు సంఘం అధ్యక్షులు మెరగాని అప్పారావు ప్రారంభించారు. కంటి కంప్యూటర్ విభాగాన్ని సిరిపిడకల రామారావు,ఎస్‌టిఆర్ గ్రూప్ చైర్మన్,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తూర్పు కాపు విద్య విజ్ఞాన అభివృద్ధి సంఘం అధ్యక్షులు ప్రారంభించడం జరిగింది. ఉచిత కళ్ళజోళ్ళు విభాగాన్ని తోట బోగయ్య,సిరిపిడకల వెంకటేశ్వరరావు, పెన్నాడ శ్రీనుతో కలిసి ప్రారంభించారు. ఉచిత మందుల విభాగాన్ని మాజీ కౌన్సిలర్ సుంకర బాబురావు ప్రారంభించారు. ఆర్థోపెడిక్ విభాగాన్ని 100 సంవత్సరాలు వయస్సుగల సారికి అప్పారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ పద్మజ, ఆప్టీషియన్, సిద్ధు, జ్యోతి,ఫార్మసిస్ట్ త్రివేణి,తూర్పు కాపు విద్య విజ్ఞాన అభివృద్ధి సంఘం సభ్యులు కన్నం నాయుడు (పెదబాబు),సందక ప్రకాష్,సందక రామకృష్ణ,అడపా రాము, అడపా హరి,కరోతి వెంకట్రావు,విజయ్ మెరగానిజగన్,పొదిలాపు నాగేశ్వరరావు, చెనమల్లి చంద్రశేఖర్,జనసేన నాయకులు సతివాడ నవీన్ కుమార్, సతివాడ హరి, చెనమల్లి గంగాధర్,తదితరులు పాల్గొన్నారు. అనంతరం వాలంటీర్లకు ట్రస్ట్ ద్వారా మెమెంటోలు ఇచ్చారు.

# రహదారి నిబంధనలు పాటించాలి : ఎస్ఐ శుభశేఖర్



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** నూజివీడు సబ్ డివిజన్ పరిధిలో ఆగిరిపల్లి మండలంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలలో భద్రతా రహదారి నియమ నిబంధనలు పాటించాలని కోరారు. నూజివీడు డిఎస్పీ ప్రసాద్ ఆదేశాల మేరకు,నూజివీడు రూరల్ సిఐ కె.రామకృష్ణ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి ఎస్ఐ శుభ శేఖర్ పోలీస్ సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి మండలం గ్రామ పరిధిలో విస్తృతమైన విజిబుల్ పోలీసింగ్ (ఫుట్ పెట్రోలింగ్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల్లో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు, మైనర్ల వాహన డ్రైవింగ్ వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో భద్రతా భావం పెంపొందించాలని ,అలాగే నేరాల నివారణకు ఇది దోహదపడుతుందని ఎస్ఐ శుభ శేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతేగాక, ప్రతి ద్విచక్ర వాహనదారుడు మీరు ప్రయాణిస్తున్నప్పుడు మీ వెనుక ఒక కుటుంబం ఎదురుచూస్తోంది" అనే విషయాన్ని గుర్తుంచుకొని, సురక్షితంగా నడిపి – సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవాలనీ సూచించారు.

# గోపవరంలో సుపరిపాలన తొలి అడుగులో మంత్రి పార్థసారథి




**ముసునూరు,మేజర్‌న్యూస్ :** ముసునూరు మండలం గోపవరంలో రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోపవరంలో ఇటీవల మరణించిన బల్లవరపు రెడ్డియ్య కుటుంబ సభ్యులను ఆదివారం మంత్రి పరామర్శించారు. రెడ్డియ్య కుటుంబానికి అండగా ఉంటానని, ప్రభుత్వం నుండి సహాయం అందేలా కృషి చేస్తానని మంత్రి చెప్పారు. ఈసందర్భంగా గ్రామంలోని ప్రజల ఇళ్ల వద్దకు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

వృద్ధులను పెన్షన్ వస్తుందా.. సక్రమంగా ఇంటికే వచ్చి ఇస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ తమకు ఒకటవ తేదీనే అందిస్తున్నారని, ఒకటవ తేదీ సెలవు దినం అయితే ముందు రోజే పెన్షన్ ఇంటికి వచ్చి అందిస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌తో తాము ఎంతో ఆత్మగౌరవంతో బ్రతుకుతున్నామని మంత్రికి ఆనందంతో తెలియయజేశారు. అదేవిధంగా మహిళలను తల్లికి వందనం పథకం కింద ఆర్థిక సాయం బ్యాంక్‌లో జమ అయ్యిందా అని అడుగగా,తల్లికి వందనం నిధులు తమకు అందాయని మహిళలు ఎంతో ఆనందంతో చెప్పారు. గ్రామంలో మురుగు నీరు నిల్వ కారణంగా దోమలు వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్తులు తెలియజేయగా వెంటనే మురుగునీరు పారుదలకు చర్యలు తీసుకోవాలని, దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను మంత్రి పార్థసారథి ఆదేశించారు. మంత్రి వెంట రెవిన్యూ, పంచాయతీరాజ్, తదితర శాఖల అధికారులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## చదువుల రారాజులకు వరాల జల్లు

– ఐ,ఐ,టి.లో ఎస్‌టిలకు రూ.1లక్ష,
ఎస్‌సిలకు రూ.75 వేలు, బిసిలకురూ.50 వేలు
– సొంత నిధులతో సహాయం అందించిన మంత్రి పార్థసారథి



**నూజివీడు,మేజర్ న్యూస్ :** ఇంటర్ అనంతరం ఉన్నత చదువుల కోసరం వివిధ ఎంట్రాన్స్ పరీక్షలు రాసి ఐఐటీల్లో అర్హత పొందిన విద్యార్థులకు మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి ప్రోత్సాహ కంగా వరాల జల్లు కురిపించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి.

మరోసారి యువత పట్ల తనకున్న మక్కువను,ప్రేమను, చాటుకున్నారు. ఈ ఏడాది నుంచి ఐఐటీల్లో సీట్లు పొందిన విద్యార్థులకు తన సొంత డబ్బును,వెచ్చించి, ఉన్నత చదువులకు ప్రోత్సాహకంగా అందించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యపట్ల ఉన్న ఆశక్తి,వారి కృషి, పట్టుదలను గుర్తించాలని మరింత మంది విద్యార్థులు మంచి చదువులు చదివేలా స్ఫూర్తిని కలిగించాలని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి అన్నారు. అంధులో భాగంగా దేశంలో ఏ ఐఐటీలో అయినా సీటు సాధించిన నూజివీడు నియోజకవర్గానికి చెందిన విద్యార్థులకు తన సొంత నిధులను ప్రోత్సాహకంగా అందిస్థానని ప్రకటించారు. అర్హత పొందిన ప్రతి ఒక్కరికి ఈ అవకాశం కల్పిస్తానని మంత్రి తెలియజేసారు. ఎస్టీ విద్యార్థులకు రూ,1లక్ష ఎస్సీ లకు రూ, 75వేలు బీసీ లకు రూ,5వేలు ఓసి విద్యార్థులకు రూ, 25వేలు రూపాయలు తన సొంత డబ్బు వెచ్చించి ఇస్తానని ప్రకటించారు. విద్యార్థులు పట్టుదలతో చదివి కన్నవారికి దేశానికి మంచి పేరు తేవాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రగతిలో భాగస్వాములు కావాలని తన వంతుగా ఈ కార్యక్రమం చేపట్టానని అన్నారు.

## మానవతా ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు సాయం..



**కైకలూరు,మేజర్ న్యూస్ :** మానవత మండవల్లి శాఖ అధ్యక్షుడు గుడివాడ గణేష్ ఆధ్వర్యంలో పేద విద్యార్థికి సాయం అందించారు. స్థానిక నాగేందర్ స్వామి ఆలయంలో ఆదివారం మండల శాఖ సమావేశాన్ని నిర్వహించారు. మండవల్లి హరిజనవాడకు చెందిన తల్లిదండ్రులు లేని పేద విద్యార్థి కడిమే అఖిల్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. విద్యార్థి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ విద్యకు దూరమవుతున్న వేళ మానవత ముందుండి పుస్తకాలు,బ్యాగు,కళాశాల ఫీజు నిమిత్తం తలారి వెంకట రామారావు 1700 బొల్లంపల్లి కృష్ణారావు 1000 ఎలికే రాంబాబు 1000 సుంకర కనకారావు 1000 కూనపురెడ్డి కోటేశ్వరరావు 10 00 పరిసే కిన్నె బాబు 500 వారి ఆర్థిక సహకారంతో 6200 చెల్లించారు.

విద్యార్థి ఉన్నతంగా చదువుకోవాలని ఎటువంటి ఇబ్బందులు ఉన్న మానవతా ఆధ్వర్యంలో అండగా ఉంటామని ప్రొఫెసర్ సుధాబత్తుల విజయకుమార్ భరోసాని ఇచ్చారు. అనంతరం పేద మహిళ గుడివాడ లక్ష్మికి నెలవారీ నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముల్లపూడి సత్తిబాబు, బొల్లంపల్లి కృష్ణారావు, ఎలికే రాంబాబు, సమయం ఏసుబాబు, తలారి వెంకట రామారావు, పరిసే కిన్నె బాబు, వీరవల్లి శివయ్య , వరదా శ్యామ్ గణేష్ , బండి దివాకర్, సుంకర కనకారావు ,గూడూరు శ్రీనివాసరావు తదితర మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.